అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు

● ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



నూతన పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి

మద్దిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్‌లు అందిస్తున్నామని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మంగళవారం మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన నూతన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో అత్యధికంగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో 1709 నూతన పెన్షన్లు మంజూరయ్యాయని సంతనూతలపాడులో 395, చీమకుర్తి 390 నాగులుప్పలపాడు 501 మద్దిపాడులో 423 పెన్షన్లు మంజూరు చేయించేందుకు కృషి చేసిన స్థానిక నాయకులకు అభినందనలు తెలిపారు. ఒక్క మద్దిపాడు మండలంలోనే గత నెల 7721 పెన్షన్లు ఇవ్వగా ఈనెల మరో 423 మందికి కొత్తగా పెన్షన్లు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిక్షణం ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన జగన్‌కు అండగా నిలిచి మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. చంద్రబాబు మోసాలకు పాల్పడినట్లు ఇటీవల ఐటీ శాఖ ఆయనకు నోటీసులను జారీ చేసిందని, రాజధాని పేరుతో అమరావతిలో తాత్కాలిక భవన నిర్మాణ సంస్థల నుంచి ముడుపులు అందుకున్నట్లు తేలిందన్నారు. ఉత్త పుత్రుడు లోకేశం కూడా ముడుపుల వ్యవహారంలో ఇరుక్కున్నారని ఇది కేవలం చిన్న స్కామ్ మాత్రమే అని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు 20 కేసుల్లో స్టేలు తీసుకువచ్చి ప్రజలను ఏమారుస్తున్నారన్నారు. చివరి అవకాశం అంటూ వృద్ధ జంబూకంలా మరలా వస్తున్నాడని విమర్శించారు. మరోమారు ఆయనకు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సింగపూర్‌కు తాకట్టు పెట్టేస్తాడని అందువలన ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించి విజ్ఞత ప్రదర్శించాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని చుట్టచుట్టి బంగాళాఖాతంలో వేయడం ఖాయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, గట్టినేని అయ్యన్న, గుడ్డపాతల రవి, బొమ్మల దాసు బత్తుల శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ కొలకలూరి విజయ్ కుమార్, సన్నపురెడ్డి రమణమ్మ, మండవ బాల చంద్రమౌళి, జయమ్మ మస్తానమ్మ సింగయ్య పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు వెల్ఫేర్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం


బదిలీపై వెళుతున్న ఉద్యోగులను సన్మానిస్తున్న పీహెచ్‌సీ డాక్టర్‌లు

మద్దిపాడు: మండల పీహెచ్‌సీలో వివిధ హోదాల్లో పని చేసి బదిలీపై వెళుతున్న ఉద్యోగులను సన్మానించారు. మద్దిపాడు పీహెచ్‌సీలో హెచ్‌ఈఓ వెంకారెడ్డి, హెచ్‌వీ పద్మ, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు బదిలీపై వెళ్లిపోగా వారికి మంగళవారం సన్మానం నిర్వహించారు. డాక్టర్‌లు అనందమోహన్, జగదీష్ బాబు, శ్రావణ్‌కుమార్, శిరీష, వినీల చౌదరి, సీహెచ్‌ఓలు లలితమ్మ, రజితకుమారి, సూపర్ వైజర్ బాలకోటయ్య పీహెచ్‌ఎన్ పద్మ హెచ్‌వీలు నాగరాజి, సీతమ్మ, ఆసుపత్రి సిబ్బంది, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ పేదలకు వరం


మద్దిరాలపాడు లో వైద్య సేవలను పరిశీలిస్తున్న డాక్టర్ అశోక్

నాగులుప్పలపాడు: వైద్యాన్ని గ్రామాల్లో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని ఆరోగ్యశ్రీ స్టేట్ స్పెషల్ ఆఫీసర్ డా. యాదాల అశోక్ బాబు అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించే క్రమంలో బుధవారం మద్దిరాలపాడులో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వైద్య శిబిరాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ చికిత్స పొందుతున్న రోగుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ముఖ్యమంత్రి పేదల కోసం చేపట్టిన ఈ మంచి కార్యక్రమం గురించి వివరించారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం


ప్రభుత్వం అందజేసిన కిట్లతో ప్రకృతి వ్యవసాయ రైతులు

ఒంగోలు రూరల్: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు మానవ శరీరం ఆరోగ్యంతో పాటు భూమి వాతావరణం ఆరోగ్యకరంగా ఉంటుందని ఒంగోలు మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు అన్నారు. మండల రైతు సాధికారక సంస్థ ఆధ్వర్యంలో ఉలిచి గ్రామంలో ఎస్సీ రైతులకు వెయ్యి రూపాయలు విలువైన కిట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మంచు మురళి, ప్రకృతి వ్యవసాయశాఖ ప్రతినిధి రాధా శింగమనేని పలు విషయాలపై సూచనలు ఇచ్చారు. చుంచు కోటేశ్వరరావు, మధన్, బాలకృష్ణ, పవన్, చిరంజీవి, రైతులు హాజరయ్యారు.

సమాచారం ప్రజలకు చేరాలి


మాట్లాడుతున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

కొత్తపట్నం: అధికారుల దగ్గర ఉన్న సమాచారం ప్రజల్లోకి తీసికెళ్లి సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సహజవనరుల యాజమాన్య కార్యచరణ కమిటీ, మౌలిక సదుపాయాల కార్యచరణ కమిటీ, మానవవనరుల యాజమాన్య కమిటీలతో సమావేశం నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇ- క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఇప్పటికే 1,500 ఎకరాలు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇ -క్రాప్ వల్ల పంట బీమా, పంట నష్టపరిహారం, జీరో వడ్డీ, పంట రుణాలు, కౌలు రైతు కార్డులు సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. మత్స్యశాఖ, ఆర్‌డబ్ల్యూస్, విద్యాశాఖ, వైద్య శాఖలవారీగా వివరించారు. ఎంపీపీ కలుగజేసుకుని ప్రకృతి వ్యవసాయం కిట్స్, ప్రభుత్వ పథకాలు, మత్స్యశాఖ పథకాల వివరాలు, పీడీసీసీ బ్యాంక్ గేదెల లోన్లు వివరాలన్నీ ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు తెలియపర్చాలన్నారు. జలజీవన్ మిషన్ సంబంధించిన తీర్మానాలు సర్పంచ్‌లు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈతముక్కల పీహెచ్ సెంటర్ డాక్టర్ శివపార్వతి మాట్లాడుతూ ప్రయివేటు హాస్పిటల్‌లో ఉన్న పరీక్షలన్నీ ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్నాయన్నారు. కొత్తగా డెంగీ జ్వరం పరీక్షలు కూడా ఉచితంగా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్‌కు ఓపీల శాతం పెరిగిందని జనం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పాల రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఎక్కువ మందికి గేదెల లోన్లు ఇచ్చేలా చేయాలని ఏపీఎం రజీయా సుల్తాన్ బేగం ఆదేశించారు. ఆయా శాఖల వారీగా పథకాలు గురించి వివరించారు. వైస్ ఎంపీపీ శెట్టి కోటేశ్వరమ్మ, కోఆప్షన్ మెంబర్ బాజీ, ఎంపీడీవో పి.సుజాత, నరేంద్ర, ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, ఆర్‌డబ్ల్యూ ఏఈ వంశీ కృష్ణ, పశువైద్యాధికారులు ఆషా, అనూష, మత్స్యశాఖ ఎఫ్‌డీవో ఆషా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరయ్యారు.

పారదర్శకంగా ఓటరు జాబితాల పరిశీలన


సమావేశం నిర్వహిస్తున్న ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు

ఒంగోలు సిటీ: నియోజకవర్గంలోని ఓటరు లిస్టుల పరిశీలన నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరుగుతుందని ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్ల పరిశీలనపై సమావేశం నిర్వహించారు. ఒంగోలు తహసీల్దారు పి.మురళి, కొత్తపట్నం తహసీల్దారు రమణారావు, ఒంగోలు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఏసీపీ వెంకటేశ్వర్లు, ఒంగోలు డీటీ రఫీ, టీపీఓ శివప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నాయకులు స్వరూప్, బీజేపీ నాయకులు బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ నేత రసూల్, సీపీఎం నాయకుడు రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా గురు పూజోత్సవం


జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న మంత్రి సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు సబర్బన్: గురు పూజోత్సవాన్ని మంగళవారం ఒంగోలు నగరంలో ఘనంగా నిర్వహించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలల్లో జరిగాయి. తొలుత బాలాజీ నగర్ సంఘంలోని హైస్కూలులో సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పించారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ గురువులను పూజించటం ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం బండ్లమిట్ట సెంటర్లో ఉన్న ప్రభుత్వ బాలికల హై స్కూలులో హాజరయ్యారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ఈ పాఠశాలకు 40 కుర్చీలు బహుమతిగా ఇచ్చారని గుర్తు చేశారు. కార్పొరేటర్ శ్రీరాం నాగభూషణం, ఉపాధ్యాయులను మేయర్ గంగాడ సుజాత సన్మానించారు.

చీమకుర్తి: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రామచంద్రాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుద్దంటి వెంకటేశ్వర్లును ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆర్‌జేడీ వీఎస్ సుబ్బారావు చేతుల మీదుగా శాలువాలు కప్పి సత్కరించారు. చీమకుర్తిలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు గోనుగుంట వీరాస్వామి, స్కూలు అసిస్టెంట్‌లు స్వరూపారాణి, రాధామాధవిని పాఠశాలలోని విద్యార్థినిలు శాలువాలు కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. సంతనూతలపాడు జిల్లాపరిషత్ హైస్కూలులో హెచ్‌ఎం పి.రామారావు, స్కూలు అసిస్టెంట్‌లు ఉమామహేశ్వరి, సుబ్బారావు, విజయలక్ష్మి, పీడీ శ్రీనివాసరెడ్డి, మల్లికారాణిని సత్కరించారు.

కొత్తపట్నం: దేశ భవిష్యత్ గురువులపైనే ఉందని, గురువుల వలనే ఎంతో మంది మేధావులయ్యారని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి కొనియాడారు. బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాధాకృష్ణన్ చిత్ర పటానికి నివాళులర్పించారు. హెచ్‌ఎం పాలేటి సుబ్బారావు, గణిత ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఒంగోలు: నగరంలోని పలు విద్యా సంస్థల్లో గురు పూజోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, శ్రీసరస్వతి డిగ్రీ కాలేజీ, ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీ, రైజ్ ఇంజినీరింగ్ కాలేజీ, పేస్ ఇంజినీరింగ్ కాలేజీలలో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థుల ఉన్నతి కోసమే ఉపాధ్యాయ వృత్తి

నాగులుప్పలపాడు: సమాజంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఉపాధ్యాయ వృత్తిలోనే విద్యార్థుల ఉన్నతి కోసం కృషి చేసే స్వభావం ఉంటుందని ప్రవాస భారతీయుడు పొలడుగు రాజీవ్, మౌనిక దంపతులు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మద్దిరాలపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఉపాధ్యాయులను సన్మానించారు. అదే విధంగా పాఠశాలలో విద్యార్థుల అవసరార్థం క్రీడా సామగ్రి అందజేయడంతో పాటు వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం కరిముల్లా, సందీప్, సుబ్బలక్ష్మి తదితరులున్నారు.


నాగులుప్పలపాడు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రాజీవ్


కొత్తపట్నం హైస్కూల్‌లో స్వీట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అంజిరెడ్డి


రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో సర్వేపల్లికి నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు


పేస్ కాలేజీలో ప్రిన్సిపాల్‌కు రాధాకృష్ణన్ చిత్రపటాన్ని బహూకరిస్తున్న విద్యార్థిని

భూమన కరుణాకరరెడ్డిని సత్కరించిన సుధీర్


భూమన కరుణాకరరెడ్డిని సత్కరిస్తున్న సుధీర్‌బాబు

ఒంగోలు: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని పాలకమండలి సభ్యులు శిద్దా సుధీర్‌బాబు ఘనంగా సత్కరించారు. మంగళవారం తిరుమలలో నూతన పాలకవర్గ తొలి సమావేశంలో పాల్గొన్న సుధీర్ మర్యాదపూర్వకంగా చైర్మన్‌ను కలిసి సత్కరించారు. అనంతరం శిద్దా సుధీర్ కుమార్ వీఐపీ బ్రేక్ దర్శనంలో సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఎం.శివరామ్, కరిపూర్ణచంద్, దేవకి వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, గ్రంథి శ్రీహరి, నూకల సురేంద్ర, చలగండ్ల హనుమంతరావు ఉన్నారు.

ఆశ వర్కర్లు లక్ష్యాలను పూర్తి చేయాలి

మద్దిపాడు: ఆశ వర్కర్లు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా ఆశ వర్కర్లు ఏఎన్‌ఎంలు, ఎంఎల్ హెచ్‌పీలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆశ వర్కర్లు యాప్‌లలో తమ ప్రగతి నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాల్సిందేనన్నారు. త్వరిత గతిన మెరుగైన వైద్యం అందించడానికే విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఏర్పాటు చేశారని, సేవే పరమావధిగా పని చేయాలని ఆమె ఆశ వర్కర్లకు సూచనలు చేశారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు వారికి ఇచ్చిన టాస్కులు పూర్తి చేయాలని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లీనిక్‌లలో పని చేసే వారు స్థానికంగా నివాసం ఉండాలని అన్నారు. డాక్టర్ జగదీష్, ఎంఐఎస్ శ్రీధర్, సీహెచ్ ఓలు లలితమ్మ, రజితకుమారి, పీహెచ్‌ఎన్ పద్మావతి, సూపర్‌వైజర్ బాలకోటయ్య, హెచ్‌వీలు, ఏఎన్‌ఎంలు ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

ఒంగోలు సబర్బన్: నగరంలో చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం ఒంగోలు నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనతరం పేర్నమిట్ట వార్డు సచివాలయాన్ని పరిశీలించారు. చెత్త సేకరణలో ప్రజలు తడి చెత్త, పొడి చెత్త, హానికార చెత్తలను విడివిడిగా అందించాలని సూచించారు. 42వ డివిజన్‌లోని శాంతి నగర్ సచివాలయం పరిధిలో జరుగుతున్న శానిటేషన్‌తో పాటు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

అమరవీరుల స్థూప నిర్మాణానికి మట్టి సేకరణ

నాగులుప్పలపాడు: ఢిల్లీలో నిర్మాణం తలపెట్టిన అమరవీరుల స్థూపం కోసం ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరణ నిర్వహిస్తున్నట్లు పొగాకు బోర్డు సభ్యులు పొద వరప్రసాదరావు అన్నారు. నా మట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉప్పుగుండూరులో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మట్టి సేకరణ కార్యక్రమంలో భాగంగా పార్కులో మొక్క నాటి ప్రారంభించారు. అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల వెంకట సుబ్బారావు, గుండా శ్రీనివాసరావు, ఆత్మకూరు వాసు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ హబ్ ప్రారంభం


స్కిల్ హబ్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దుంపా రమణమ్మ

చీమకుర్తి: సంతనూతలపాడు ఎండ్లూరు డొంకలోని మహిళా ప్రాంగణంలో జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ మంగళవారం స్కిల్ హబ్‌ను ప్రారంభించారు. నిరుద్యోగ యువతకు శిక్షణనిచ్చి వారికి ఉద్యోగావకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో స్కిల్ హబ్‌ను ప్రారంభించినట్లు స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఆర్.లోకనాథం తెలిపారు. నిపుణులు ఇచ్చేటువంటి శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని జెడ్పీటీసీ రమణమ్మ విజ్ఞప్తి చేశారు. ఎండ్లూరు ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరరావు, ప్రాంగణం మేనేజర్ అంజమ్మ, స్కిల్ డెవలప్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


క్విస్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

ఒంగోలు: స్థానిక క్విస్ పాఠశాలలో గోకులాష్టమి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో కార్యక్రమానికి విచ్చేసి అలరించారు. చక్కగా పద్యాలను వల్లెవేస్తూ నృత్యాన్ని ప్రదర్శించి పండుగకు వన్నె తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది.పాఠశాల ప్రిన్సిపాల్ ఎఎం స్వాతి నిర్వహించారు.

శ్రీకష్ణాష్టమి వేడుకలు రేపు

ఒంగోలు మెట్రో: ఒంగోలు కొండ మీద శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం గో పూజ యాదవ రాజుల సన్మానం, శ్రీవారికి 21 రకాల ప్రసాదాల నివేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాలకవర్గం వారు మంగళవారం తెలిపారు. 8వ తేదీ ఉదయం పది గంటలకు సువాసినులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.

పింఛన్ల పంపిణీ

కొత్తపట్నం: నేటి ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో దూసుకపోతోందని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యక్రమంలో మంగళవారం నూతన పింఛన్లు ప్రారంభించారు. ఎంపీడీవో పి.సుజాత, ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, వైస్ ఎంపీపీ శెట్టి కోటేశ్వరమ్మ, మాజీ ఎంపీపీ బలగాని శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బాజీ, అనిత, పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: ముక్తినూతలపాడులో సాంకేతిక కారణాల వలన ఆగిపోయిన కొత్తగా మంజూరైన పెన్షన్‌లను ఒంగోలు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రాయపాటి అంకయ్య పంపిణీ చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పెన్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారన్నారు.


కొత్తపట్నం: నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి


ముక్తినూతలపాడులో నూతన పెన్షన్‌లను అందజేస్తున్న రాయపాటి అంకయ్య

సీపీఎం నుంచి గాలి బహిష్కరణ

ఒంగోలు టౌన్: సీపీఎం జిల్లా సీనియర్ నాయకుడు గాలి వెంకటరామిరెడ్డిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు.